6. సాకుగా లేక హెచ్చరికగా![1]

عُذْرًا اَوْ نُذْرًا ۙ

7. నిశ్చయంగా, మీకు వాగ్దానం చేయబడినది, జరగవలసి ఉంది.

اِنَّمَا تُوْعَدُوْنَ لَوَاقِعٌ ؕ

8. అప్పుడు ఎప్పుడైతే నక్షత్రాలు కాంతిహీనమై పోతాయో!

فَاِذَا النُّجُوْمُ طُمِسَتْ ۙ

9. మరియు ఆకాశం చీలిపోతుందో!

وَاِذَا السَّمَآءُ فُرِجَتْ ۙ

10. మరియు పర్వతాలు పొడిగా మారి, చెల్లాచెదురుగా చేయబడతాయో!

وَاِذَا الْجِبَالُ نُسِفَتْ ۙ

11. మరియు ప్రవక్తలు తమ నిర్ణీత సమయంలో సమావేశపరచబడతారో![2]

وَاِذَا الرُّسُلُ اُقِّتَتْ ؕ

12. ఏ దినానికి గాను, (ఇవన్నీ) వాయిదా వేయబడ్డాయి?

لِاَيِّ يَوْمٍ اُجِّلَتْ ؕ

13. ఆ తీర్పు దినం కొరకా![3]

لِيَوْمِ الْفَصْلِ ۚ

14. మరియు ఆ తీర్పుదినం అంటే ఏమిటో నీకెలా అర్థంకాగలదు?

وَمَاۤ اَدْرٰىكَ مَا يَوْمُ الْفَصْلِ ؕ

15. ఆ రోజు (పునరుత్థానాన్ని) తిరస్కరించే వారికి వినాశం ఉంది!

وَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ

16. ఏమీ? మేము పూర్వీకులను నాశనం చేయలేదా?

اَلَمْ نُهْلِكِ الْاَوَّلِيْنَ ؕ

17. తరువాత రాబోయే వారిని కూడా, మేము వారి వెనక పంపుతాము.

ثُمَّ نُتْبِعُهُمُ الْاٰخِرِيْنَ

---

మరియు ఫారిఖాత్, ముల్ఖియాత్ -దైవదూతలను. ఈ వ్యాఖ్యానంతో కూడా చాలామంది వ్యాఖ్యాతలు ఏకీభవిస్తున్నారు.

1. దీని మరొక తాత్పర్యం: "(మానవులకు) తెలియజేసే ఉద్దేశంతో గానీ, లేక హెచ్చరిక చేయటానికి గానీ."

2. చూడండి, 4:41-42, 5:109, 7:6 లేక 39:69.

3. యౌమల్ ఫ్సల్: పునరుత్థానదినం. ఖుర్ఆన్ అవతరణాక్రమంలో ఇక్కడ మొదటి సారి పేర్కొనబడింది. ఇంకా చూడండి, 37:21, 44:40, 78:17 మరియు 77:38.

